సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## నేటి నుంచి నారాయణ విద్యాసంస్థల స్పోర్ట్స్ డే



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నారాయణ విద్యాసంస్థల స్పోర్ట్స్ డే ఆదివారం స్థానిక చింతరెడ్డిపాలెంలోని నారాయణ మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో ప్రారంభం కానున్నాయి. ఈ నెల 16, 17, 18వ తేదీల వరకు మూడు రోజులు నిర్వహించనున్నారు. ఈ మూడు రోజులపాటు జరిగే స్పోర్ట్స్ డే కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఆరు బ్రాంచ్‌లు వేదాయపాలెం, పొదలకూరు, ధనలక్ష్మినగర్, రమేష్ రెడ్డి నగర్, పత్తెఖాన్‌పేట, సంతపేట బ్రాంచ్‌ల విద్యార్థులు పాల్గొనున్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమాదేవి, జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఏజీఎంలు రమణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గురవయ్య తదితరులు పాల్గొంటారని రమేష్ రెడ్డి, నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ కీర్తి తెలిపారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన జీసీడీఓ మమత



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం బాలిక శిశు అభివృద్ధి అధికారి టి.మమత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పరిసరాలను, వంటగది, స్టోర్ రూమ్, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పంచతంత్ర కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయినీలతో మాట్లాడుతూ.. పదవ తరగతి, ఇంటర్మీడియట్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థినుల భద్రతా విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మమ్మ, అకౌంటెంట్ సరోజ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనతో
# పులకించిన దూబగుంట



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజవర్గంలోని దూబగుంట గ్రామ పర్యటనకు రావడంతో గ్రామమంతా చంద్రోత్సాహంతో తొణికిసలాడింది. ఎటువంటి ఆర్భాటాలకు తావు లేకుండా సామాన్య వ్యక్తిలా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ గ్రామం నలుచెరుగులా పర్యటించడంతో గ్రామస్తులు ఆనందపరవశులయ్యారు. తొలుత దూబగుంట గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ముఖ్యమంత్రి గ్రామంలో భీమని హరికృష్ణ ఇంటిలో ఇంకుడు గుంతను పరిశీలించి ఆయా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మరో గ్రామస్తురాలు గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారా.. అని విచారిస్తూ ముందుకు సాగారు. అదే దారిలో ఎన్‌సిసి విద్యార్థులు చక్కగా వరుస క్రమంలో నిలబడి ముఖ్యమంత్రిని సాదరంగా గౌరవించారు. అనంతరం బెల్లంకొండ వెంకటేశ్వర్లు అనే ముదుసలి ఇంటి వద్ద ఆగి వారిని పరామర్శించిన ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ అందుతుందా.. అని ఆరా తీశారు. వారు సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన అరటిపండ్ల గెలను ముఖ్యమంత్రికి ఆప్యాయంగా అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి

-మిగతా 2లో






## చంద్రబాబు రైతు వ్యతిరేకి

- ఆర్బీకేల నిర్వీర్యంతో రైతులు విలవిల
- నాడు వ్యవసాయం దండుగన్నారు
- నేడు సాగునీటి కాలువలను ప్రైవేటుపరం చేస్తున్నారు
- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ ఫైర్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి రైతు వ్యతిరేకి అని వైయస్ఆర్ సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు నాడు వ్యవసాయం దండుగ అన్నాడు.. నేడు ఏకంగా సాగునీటి కాలువలనే ప్రైవేటుపరం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ హయాంలో విత్తు నుంచి విక్రయం వరకు రైతుకు అండగా నిలిచిన ఆర్బీకేలను చంద్రబాబు కక్షసాధింపులో భాగంగా పూర్తిగా నిర్వీర్యం చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మిర్చి రైతులు

మిగతా 02లో

## స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా..
# చంద్రబాబు అడుగులు

- విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు
- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



2లో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ ఉన్న నాయకుడు. స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యంగా అడుగులు వేస్తూ.. సుపరిపాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు.

## నెల్లూరు నుంచి
# తిరుమలకు పాదయాత్ర

**తల్పగిరి రంగనాథ స్వామి భక్త బృందాన్ని అభినందించిన దుగ్గిశెట్టి**

2లో..



# ముఖ్యమంత్రి పర్యటనతో.. పులకించిన దూబగుంట

(మొదటి పేజీ తరువాయి)

దూబగుంట కుంట వద్ద ప్లాంటేషన్ ను పరిశీలించి గ్రామ మహిళలు ఆత్తింటి గోవర్ధిని, సుమలత, రమాదేవి, వీణ, భారతిలతో ముఖ్యమంత్రి మాట్లాడారు. సుమలత మాట్లాడుతూ.. పరిశుభ్రతను పెంపొందించడానికి స్వచ్ఛాంధ్ర 5 సూత్రాలైన వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పరిశుభ్రత, ఇల్లూ, పరిసరాల పరిశుభ్రత,





నీరు, గాలి పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత తదితర అంశాలను తాను ఆచరించడమే కాకుండా గ్రామస్తులకు సైతం అవగాహన కల్పిస్తున్నానన్నారు. దాంతో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ.. అందరూ ఇటువంటి చైతన్యం కలిగి ఉండాలన్నారు. గ్రామస్తులతో ఆప్యాయంగా గడిపిన ముఖ్యమంత్రి అనంతరం బస్‌లోనే భోజనం చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖికి తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, సిడియంఏ సంపత్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం ఉన్నారు.

## నెల్లూరు నుంచి తిరుమలకు పాదయాత్ర

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం నుంచి శనివారం తెల్లవారుజామున తల్పగిరి రంగనాథస్వామి భక్త బృందం తిరుమలకు కాలినడకన పాదయాత్ర చేపట్టారు. 22 మంది భక్తులు నెల్లూరు నుంచి తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. వెంకటాచలం సమీపంలో జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు పాదయాత్ర బృందాన్ని కలుసుకొని అభినందించి వారికి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా సుజయ్ బాబు మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తున్న వారి సంకల్పం గొప్పదని, ఆ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. కలియుగ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరారు. ఆయన ఆశీస్సులతో అందరూ క్షేమంగా తిరిగి రావాలన్నారు. దారి మధ్యలో ఎలాంటి అవసరం ఉన్నా.. తాను చూసుకుంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి శనివరపు అజయ్ బాబు, లోకేష్, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు. కాగా జనసేన నెల్లూరు నగర కార్యదర్శి బుద్ధవాకం బాలు కూడా కాలినడకన తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**అనంతసాగరం మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం బి అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతా లక్ష్మణ హనుమత్సమేత రామచంద్రస్వామి దేవస్థానంలో శనివారం నూతన విగ్రహ ప్రతిష్ట జరిగింది. శనివారం తెల్లవారుజాము మొదలు మంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ట, గర్త పూజ, ప్రతిష్టా హోమాలు, ప్రాణ ప్రతిష్టలు, బలిహరణ, జ్వాలా దర్శనం, కుంబాభిషేకం పూర్ణాహుతి శ్రీసీతా రాముల శాంతి కల్యాణం మొదలగు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినారు. దేవస్థానంలో అభయాంజనేయ స్వామి విగ్రహంను శ్రీహరినగర్‌కు చెందిన భక్తులు సాధు వంశీధర్, సుమలత దంపతులు దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించినట్లు కార్యనిర్వహకులు తెలిపారు.

## చంద్రబాబు రైతు వ్యతిరేకి

(మొదటి పేజీ తరువాయి)

ధర లేక కన్నీరు పెడుతుంటే చంద్రబాబు దళారీలకు కొమ్ముకాస్తున్నడని ఆక్షేపించారు. కూటమి సర్కార్ అసమర్థత, నిర్లక్ష్యం, రైతు వ్యతిరేక విధానాలు రైతుల పాలిట శాపంగా మారాయన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఆర్బీకే వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసిందన్నారు. గత వైయస్సార్సీపీ పాలనలో రైతుల కోసం మొత్తం 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ఆక్వాఫీడ్, సీడ్, సంపూర్ణ దాణా వంటి సాగు ఉత్పాదకాలన్నీ ఆర్బీకేల ద్వారా నిర్వహించారు. గిట్టుబాటు ధర కల్పించడం, నష్టం జరిగినప్పుడు పరిహారం చెల్లించడంలో ఆర్బీకేలు రోల్ మోడల్‌గా పనిచేశాయన్నారు. ఆర్బీకే సేవలను దేశంలో ఉన్న వివిధ రాష్ట్ర బృందాలు పరిశీలించడంతోపాటు ఇథియోపియో, వియత్నం వంటి దేశాల నుంచి బృందాలు వచ్చి పరిశీలించాయన్నారు. వారి దేశాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించాయని, ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థగా ఉన్న ఫుండ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, నీతి అయోగ్, ఆర్బీఐ, ఐసీఐఆర్ వంటి జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఆర్బీకేలను ప్రశంసించాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులను ఎలా దోచుకోవాలనే ఆలోచన తప్ప, వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలన్న చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు.

రైతు ఏవిధంగా నష్టపోతున్నాడనే విషయంపై ముఖ్యమంత్రి కానీ, వ్యవసాయ శాఖ మంత్రికి కానీ అస్సలు పట్టడం లేదన్నారు. సమీక్షలు నిర్వహించి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవడం లేదన్నారు. వైయస్ జగన్ తీసుకొచ్చిన ఆర్బీకే విధానం ఉండకూడదు, ఆయన పేరు వినిపించకూడదన్న కుట్రతో రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రాలుగా మార్చేసి వదిలేశారన్నారు. గతంలో సీఎం యాప్ ద్వారా పలానా గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు, ఎంత దిగుబడి వచ్చింది.. అనే వివరాలతో పాటు ఏరోజు ధరలు ఆరోజు చూసుకునే వెసులుబాటు ఉండేదన్నారు. రైతుల కష్టనష్టాలపై గ్రామ స్థాయి అధికారే నేరుగా మఖ్యమంత్రికి రిపోర్టు ఇచ్చే వ్యవస్థ ఉండేదన్నారు. ఆర్బీకేలను నిర్వీర్యం చేసిన కారణంగా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు వచ్చాయన్నారు. రైతులకు ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గిపోయిందని, మద్దతు ధర లభించడం లేదన్నారు. గత ఏడాది ఇదే సమయంలో వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరులో పుట్టి (850 కేజీలు) ధాన్యం రూ.25 వేలకు అమ్మితే, నేడు సీజన్ ప్రారంభంలోనే రూ.15 వేలు కూడా పలకడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని కూటమి ప్రభుత్వం గొప్పగా ప్రకటించుకోవడమే తప్ప, వాస్తవంగా ఈ కేంద్రాలు రైతులకు అందుబాటులో లేవన్నారు. ఎక్కడా గిట్టుబాటు ధరకు కొనుగోళ్ళు జరగడం లేదన్నారు. మిర్చి రైతుల పరిస్థితి అరణ్య రోదనగా ఉందన్నారు. గత ఏడాది వైయస్ జగన్ పాలనలో క్వింటా మిర్చికి రూ.24 వేలు ధర ఉంటే, నేడు రూ.9 వేలు కూడా లేదని రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఒక్కో ఎకరాకు రైతు దాదాపు రూ.3 లక్షలు ఖర్చు చేస్తే, రాబడి కనీసం రూ.లక్షన్నర కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. అంటే ఒక్కో ఎకరాకు మిర్చి రైతు రూ.1.5 లక్షలు నష్టపోతున్నాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4 లక్షల ఎకరాల్లో మిరప పంటను సాగుచేస్తే, మద్దతు ధర లేని కారణంగా సుమారు రూ.6 వేల కోట్ల మేర నష్టం వాటిల్లుతోందన్నారు.

అలాగే మిగిలిన పంటల పరిస్థితిని చూస్తే.. కంది కనీస మద్దతు ధర రూ.7,600 ఉంటే, రైతుల నుంచి రూ.5,500లకు కొనుగోలు చేస్తున్నారన్నారు. సుబాబుల్ టన్ను రూ.7,500ల మద్దతు ధర అయితే.. నేడు మార్కెట్‌లో రూ.5500లకు కొనుగోలు చేస్తున్నారని, ఇక జామా యిల్ టన్ను కొనుగోలు ధర రూ.4500లకు పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.270 ఉన్న యూరియా బస్తా రూ.350 నుంచి రూ.400 పలుకుతోందన్నారు. ఈ ప్రభుత్వం రైతులను ఎలాగూ పట్టించుకోదు కాబట్టి.. మనం యథేచ్ఛగా దోచుకోవచ్చనే భావనతో దళారులు రెచ్చిపోతున్నారన్నారు. ప్రభుత్వం చూసీచూడనట్టే ఊరుకుంటోందని విమర్శించారు.

## స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా చంద్రబాబు అడుగులు

### విజనరీ ఉన్న నాయకుడు చంద్రబాబు - ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ ఉన్న నాయకుడని, రాష్ట్రాన్ని స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమం భాగంగా గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యంగా అడుగులు వేస్తూ.. సుపరిపాలన కొనసాగిస్తున్నట్లు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణక్రాక అగ్రహారంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని లక్ష్యంతో పాటు ఆ కుటుంబాల పరిశుభ్రతే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్‌కు శ్రీకారం చుట్టారన్నారు. పరిసరాల, పరిశుభ్రం ఉన్నప్పుడే గ్రామాలంత పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఉంటాయని, అలాగే ఆరోగ్యం సక్రమంగా ఉంటుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతే లక్ష్యంగా చర్యలు చేపడతారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్‌కు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పంచాయతీ పాలకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆ దిశగా చర్యలుతీసుకొని గ్రామాల స్వచ్ఛతకు అభివృద్ధి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పంచాయతీల్లో నెలకొల్పిన చెత్త నుండి సంపద కేంద్రాలను అన్ని మండలాల్లో వినియోగంలోకి తీసుకొనిరావడం జరిగిందన్నారు. గ్రామంలోని తడి పొడి చెత్తలను సంపద కేంద్రాలకు తరలించి ఎరువులు తయారు చేసి. ఆయా పంచాయతీలకు సంపదను సృష్టించడం జరుగుతుందన్నారు. ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గంలో 8 మండలాల ప్రజలు గ్రామాల పరిశుభ్రం ఉంచుకొని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జలదంకి మండలంలో గ్రౌండ్ వాటర్‌ను పెంపొందించేందుకు 100 ఇంకుడు గుంటలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకొని నీటిని సంరక్షించుకోవాలని తెలిపారు. ముందుగా బికే అగ్రహారం గ్రామంలో టిడిపి నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, టిడిపి నాయకులు దగ్గుమాటి మాల్యాద్రి రెడ్డి, చిత్తా బత్తినమస్తాన్ రెడ్డి, లింగం గుంట దశరథ రామానాయుడు, స్వర్ణకొండపు నాయుడు, బిజెపి నాయకులు చల్ల హనుమారెడ్డి, బండారు తిరుపతి రెడ్డి, బ్రాహ్మణ క్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్, టిడిపి నాయకులు గంటా అశోక్, గంగపట్ల మాల కొండయ్య, దగ్గుమాటి శ్రీనివాసులురెడ్డి, మేదరమెట్ల శేషారెడ్డి, పాండురంగారెడ్డి, గంట సుబ్బానాయుడు, ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, ఎంపీడీవో బ్రహ్మయ్య, తహసిల్దార్ ప్రమీల, ఆర్డబ్ల్యూసీ మసూద్ అహ్మద్, ఏపీవో శ్యామల, పంచాయతీ సెక్రటరీ నీరజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణపట్నం హైస్కూల్ విద్యార్థులకు ఎన్ఎంఎస్ఎస్ ఉపకార వేతనాలు

## ఎంపికైన ముగ్గురు విద్యార్థినీలకు అభినందనలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ చెందిన విద్యార్థినీలకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ (ఎన్ఎంఎస్ఎస్) ఉపకార వేతనాలకు ఎంపిక కావడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ నెలలో ఈ స్కూల్‌కు చెందిన 12మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 8వ తరగతికి చెందినటువంటి మిశ్రిత, పూజిత, విష్ణుప్రియలు ఈ పరీక్షల్లో పాసైనారు. ఈ సందర్భంగా శనివారం హైస్కూల్లో విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. స్కూల్ హెడ్మాస్టర్ సరళ, శిక్షణ కల్పించిన ఉపాధ్యాయులు సంయుక్తంగా ప్రశంసించారు. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్‌కు కృష్ణపట్నం స్కూలు విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషకరమని హెడ్మాస్టర్ తెలిపారు. ఇదివరకే మహేశ్వరి అనే విద్యార్థిని కూడా ఎంపిక అయిన విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యా కమిటీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మదేవి గిరిజన కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రహ్మదేవి గ్రామపంచాయతీ గిరిజన కాలనీలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ అధికారులు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికార పార్టీ నాయకులు షేక్ అలిముత్తు గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యానర్ చేత పట్టుకుని గ్రామంలో ర్యాలీ జరిగింది. పంచాయతీరాజ్ శాఖ అధికారులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమం గురించి అధికార పార్టీ నాయకులు మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేసినట్లు తెలియజేశారు. చుట్టుపక్కల పరిసరాలు బాగుండాలని ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని అధికార పార్టీ నాయకులు షేక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి హేమంత్, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే పద్మశాలి సమావేశాన్ని జయప్రదం చేయండి

## జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అఖిలభారత పద్మశాలి సంఘం సమావేశం నేడు పొదలకూరు మండల కేంద్రంలో జరుగుతుందని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పద్మశాలి కుల బంధువులకు జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ.. పొదలకూరు మండల కేంద్రంలో ఆదివారం జరిగే పద్మశాలి సమావేశానికి రాష్ట్ర జిల్లా నేతలు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. పై సమావేశానికి మండలం ఇతర ప్రాంతాల నుండి పద్మశాలి కుల బంధువులు కుటుంబాలతో విచ్చేసి సమావేశంలో వారి వారి సమస్యలను రాష్ట్ర నేతలకు వివరించి సమావేశాన్ని కలిసికట్టుగా ఐకమత్యంతో అందరం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# డీసీఓ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నెల్లూరు వారి ఆదేశాలను అనుసరించి జిల్లా సహకార శాఖాధికారి బి.గురప్ప వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15వ తేదీ మూడో శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో గల డీసీఓ కార్యాలయం నందు కలెక్టరేట్ పరిసరాలు, జిల్లా నందలి సహకార శాఖ కార్యాలయాలు అన్ని సహకార సంఘాలందు స్వచ్ఛంద స్వచ్ఛ సేవా దివస్ నిర్వహించబడినదని తెలిపారు. డీసీఓ కార్యాలయం, కలెక్టరేట్ పరిసరాలను డీసీఓ గుర్రప్ప, వారి కార్యాలయం సిబ్బంది పరిశుభ్రం చేసి పర్యావరణ పరిరక్షణ అందరిచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డీసీఓ గుర్రప్ప మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా పచ్చధనంగా తీర్చిదిద్దడం పారిశుద్ధ్య కార్యక్రమం, స్వచ్ఛంద కార్యక్రమం నందు ప్రభుత్వ ఉద్యోగులు విద్యార్థులు సామాజిక కార్యకర్తలు ఉద్యమంలో భాగస్వాములుగా చేరడం గురించి వివరించారు.

# నేడు భారత స్వాతంత్రోద్యమం ఆంధ్ర, ముస్లీం, యోదుల నూతన గ్రంథం ఆవిష్కరణ

**కావలి, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్రోద్యమంలో ముస్లిం జనసముదాయాల త్యాగమును సాహసపేత త్యాగమును పాత్రను వివరిస్తూ గత రెండున్నర శతాబ్దాలుగా పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరిస్తున్న ప్రముఖ చరిత్రకారులు బహుగ్రంథం రచయిత కావలి ముద్దుబిడ్డ విశ్వదయ బాలుల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి జాతీయ స్థాయికి ఎదిగిన సయ్యద్ నజీర్ అహ్మద్ రచించిన భారత స్వాతంత్ర ఉద్యమం ఆంధ్ర, ముస్లిం యోధుల నూతన గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమం కావలి పట్టణంలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ భవనం నందు ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ.. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, సయ్యద్ నజీర్ అహ్మద్, అన్నదాత మణి, సుబ్బారావు, దొడ్ల వినయ్ కుమార్‌రెడ్డి రెక్టార్ విశ్వోదయ కావలి, డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ మజాహర్, విశ్రాంతి ప్రధానోపాధ్యాయిని సి.శారద, సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బెజవాడ రవికుమార్, మాగుంట సుబ్బరామిరెడ్డి డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ చౌదరి, విశ్రాంతి ప్రధానోపాధ్యా యులు పటాన్ ఇమామ్, జాఫర్ ఖాన్, హాజరవుతారని తెలిపారు.

# మాజీ మంత్రి ప్రసన్న ఇంట్లోసందడి

## ప్రసన్నకు పూలమొక్క బహుకరణ



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా కోవూరు నియోజకవర్గ వైస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఆనపల్లి ఉదయ భాస్కర్ మరియు బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీకి సంబంధించిన అనుబంధ సంస్థల కమిటీ సభ్యులు మాజీ మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని నెల్లూరులోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కని బహుకరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, జిల్లా మునిసిపల్ విభాగం అధ్యక్షులు ఇప్పగుంట విజయభాస్కర్ రెడ్డిబుచ్చి మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, బుచ్చినగర అధ్యక్షులు షేక్ షాహుల్, సీనియర్ నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, కలువ బాల శంకర్ రెడ్డి, కౌన్సిలర్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన వెంకట సుబ్బారెడ్డి పరామర్శించిన పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఆదిత్య నగర్ 16 డివిజన్‌లో అనారోగ్యానికి గురైన వైఎస్ఆర్సిపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డిని శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డితో మాట్లాడి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చంద్రశేఖర్‌రెడ్డి వారికి సూచించారు.

# వీఎస్‌యూలో ఒత్తిడి నిర్వహణపై ఒరియంటేషన్..






**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో ఒత్తిడి నిర్వహణ (స్ట్రెస్ మానేజ్మెంట్) పై ఒక రోజు ఒరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కరరావు ముఖ్యఅతిథిగా, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత విశిష్ట అతిథిగా, ప్రముఖ న్యూరాలజిస్ట్, అపోలో స్పెషాలిటీ హాస్పిటల్స్, నెల్లూరుకు చెందిన డాక్టర్ బిందు మీనన్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు మాట్లాడుతూ.. ప్రస్తుత జీవనశైలిలో ఒత్తిడి నిర్వహణ ఎంతో కీలకం అని పేర్కొన్నారు. ఒత్తిడి సహజమే, అయితే దానిని సానుకూల దృక్పథంతో ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవడం చాలా అవసరం. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు విశ్వవిద్యాలయం తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. అందుబాటులో ఉన్న వనరులను విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఒత్తిడిని నిర్వహించడంలో మానసిక స్థైర్యం, ప్రణాళికాబద్ధత, సమయపాలన ఎంతో ముఖ్యమని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని మానసిక ఆరోగ్య కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం కృషి చేస్తుందని తెలిపారు. ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బిందు మీనన్ మాట్లాడుతూ.. ఒత్తిడి మానసిక, శారీరక ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని వివరించారు. అధిక ఒత్తిడితో నిద్రలేమి, మానసిక ఆందోళన, మైగ్రేన్, రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించేందుకు పాటించాల్సిన ప్రధాన మార్గాలను సూచించారు. ధ్యానం, యోగా, మనసును ప్రశాంతంగా ఉంచడంలో ఎంతో ఉపయోగకరం. సానుకూల ఆలోచనలు, ప్రతి సమస్యను ధైర్యంగా, సానుకూలంగా ఎదుర్కొవాలి. నియమితమైన వ్యాయామం, శారీరక శ్రమ మనస్సును తేలిక చేయడంలో ముఖ్య పాత్ర వహిస్తుంది. సమయ నిర్వహణ, సరైన ప్రణాళికతో పని చేయడం వల్ల అనవసర ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. సమతుల్య ఆహారం, మంచినిద్ర, ఆరోగ్యకరమైన జీవన శైలి మానసిక ప్రశాంతతను అందిస్తుంది. డాక్టర్ బిందు మీనన్ విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు అందించారు. విశ్వవిద్యాలయ మానసిక ఆరోగ్య ప్రణాళికలు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో మానసిక ఆరోగ్యంపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు స్వీయ మెరుగుదల కోసం అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, డాక్టర్ ఎస్‌బీ సాయినాథ్ (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, యూనిట్-2, హెడ్, ఫుడ్ టెక్నాలజీ విభాగం), డాక్టర్ ఎం.హనుమరెడ్డి (కోఆర్డినేటర్, విద్యార్థి సంక్షేమం), ఫుడ్ టెక్నాలజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అన్నివేళలా అండగా నిలుస్తాం

## వైసీపీ నాయకులను కార్యకర్తలను పరామర్శించిన నేదురుమల్లి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని తూర్పు పూండ్ల గ్రామ పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు కనుపూరు పార్ధయ్య, తల్లి ఇటీవల మరణించినది తెలుసుకొని వెంకటగిరి వైసీపీ సమన్వయకర్త రాంకుమార్ రెడ్డి, కనుపూరు పార్ధయ్య కుటుంబ సభ్యులను కలిసి పార్ధయ్య తల్లి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించి పార్ధయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కూటమి నాయకులు చేస్తున్నటువంటి అరాచకాలను నాయకులు, కార్యకర్తలు నేదురుమల్లికి రామ్ కుమార్ రెడ్డికి వివరించారు. తూర్పు పూండ్ల గ్రామానికి చెందిన గోగినేని రవిపై కూటమి నాయకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రవిపై కూటమి నాయకులు కేసులు నమోదు చేసి వేధించారని, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు తమ విన్నపాన్ని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త మొరపెట్టుకున్నారు. దీంతో రామ్ కుమార్ రెడ్డి గోగినేని రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్టాలు అన్నివేళలా ఉండవని మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు. అనంతరం వైసీపీ నాయకులకు కార్యకర్తలకు అన్నివేళ అండగా ఉంటామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని, 2027లో జెమిలి ఎన్నికలు వస్తాయన్న వార్తలను బలపరుస్తూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆ ప్రక్రియ మొదలుపెట్టిన నేపథ్యంలో కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేసి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా శ్రమించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వ నాయకులు పెడుతున్న తప్పుడు కేసులకు న్యాయస్థానాల ద్వారా ధీటుగా సమాధానమిస్తామని ఎవరు కూడా అధర్య పడవద్దని కార్యకర్తలకు అండగా నిలుస్తామని కాలం ఒకేలా ఉండదని తమకు అవకాశం వస్తుందని తెలుపుతూ కూటమి నాయకులు తప్పుడు కేసులు పెట్టే కార్యక్రమంలో మునిగిపోయిందని ప్రజల సమస్యలు గాలిలోనికి వదిలేసి డెడ్ బుక్ పాలన చేస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేక ప్రజలను ఏదో ఒక విషయని సృష్టించి ఇచ్చిన పథకాలను ప్రజల ఆలోచనలను డైవర్ట్ చేస్తున్నారని ఇకనైనా రెడ్‌బుక్ పాలన పక్కనపెట్టి ప్రజల సమస్యలు పరిష్కరించాలని వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండల నాయకులు అనంత మడుగు గిద్దలూరు గులించర్ల చాగణం చీకవోలు మర్లపూడి పలు ప్రాంతాల నుండి మండల నాయకులు సైదాపురం మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, రామ్ గోపాల్‌రెడ్డి, కొండాపు మోహన్ రావు, బొలిగర్ల శివకుమార్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 17న అంగన్వాడీల ధర్నా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17న ఉదయగిరి అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగుతుందని శనివారం సీఐటీయూ నాయకులు జీ.నాగేశ్వరరావు, ప్రమీల, రజియాలు సీడీపీవో సునీతకు ముందస్తుగా నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## బోధన నైపుణ్యాలను నేర్చుకోవాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** క్లస్టర్ సమావేశాల్లో ఉపాధ్యాయులు పాల్గొని బోధన నైపుణ్యాలు, పద్ధతులు తెలుసుకుని విద్యార్థులకు సులభతరహాలో బోధన చేయాలని ఎంఈవో-2 శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్లస్టర్ సమావేశాన్ని సందర్శించారు. అలాగే స్థానిక దళితవాడ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల యొక్క పఠన, బోధన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం తిథి భోజనం కార్యక్రమంలో భాగంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ కలీం అందజేసిన మిఠాయిలు, పండ్లను విద్యార లకు పంచిపెట్టి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు బాలకేశవులు, షబ్బీర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**అనుమసముద్రంపేట మండలంలో..**

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌గా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను గ్రామస్తులతో చేయించారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఇళ్ల వద్ద సోక్ పిట్స్ ఏర్పాటు చేయించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు అలాగే బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను వేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త వ్యర్థాలపై అవగాహన కల్పించారు గ్రామాల్లో ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. అలాగే ఎస్‌డబ్ల్యూపి షెడ్లలో వర్మి నింపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు కార్యదర్శులు ఉపాధి సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించామని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొని విశ్వవిద్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. అంతేకాకుండా, విద్యార్థులు యూనివర్సిటీ సమీప గ్రామాలకు వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలనే లక్ష్యాన్ని ఉంచుకున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత వలన ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ఇప్పటికే ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విశ్వవిద్యాలయాన్ని శుభ్రంగా ఉంచడంలో ముందుండి వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్యాంటీన్, కిచెన్ గార్డెన్, కళాశాల భవనాల పరిసరాలను శుభ్రపరిచారు. వ్యర్థాలను తొలగించడంతో పాటు, పిచ్చిమొక్కలను తొలగించి విశ్వవిద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి పర్యవేక్షించగా, అధ్యాపకులు డాక్టర్ విజేత, శంకర్ ప్రసూన, సుచరిత విమల, గోవిందు, ఓబులపతి, అలాగే ఎన్ఎస్ఎస్ సిబ్బంది వెంకట్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో

# వివిధ డివిజన్లలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని 'స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివస్'గా ప్రకటించి పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన పెంచే విధంగా రూపొందించిన కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా శనివారం నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో సచివాలయ వార్డు శానిటేషన్ కార్యదర్శుల నేతృత్వంలో అన్ని పాఠశాలల విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలను నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో గత కొన్నేళ్లుగా గార్బేజ్ పాయింట్లుగా వాడుతున్న ప్రదేశాలను నీళ్లతో శుభ్రం చేసి రంగవల్లులతో అలంకరించారు. పూల మొక్కల కుండీలను ఏర్పాటు చేసి 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' ప్రతిజ్ఞను విద్యార్థులు, స్థానిక ప్రజలతో చేయించారు. వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదని స్థానిక ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటికి అందజేసిన చెత్తబుట్టల ద్వారా తడి, పొడి, హానికరమైన వ్యర్థాలను విడివిడిగా అందించి పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 20 నుంచి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

- మూడు రోజులపాటు వైభవంగా కార్యక్రమాలు
- శ్రీనివాస కళ్యాణంకి రాజకీయాలకు సంబంధం లేదు
- శ్రీనివాస కళ్యాణం ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చెక్కా సాయి సునీల్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని నిప్పో ఫ్యాక్టరీలో శ్రీనివాస కళ్యాణంను ఈనెల 20వ తేదీ నుంచి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస కళ్యాణ ఆహ్వాన కమిటీ చెక్క సాయి సునీల్ తెలిపారు. నెల్లూరు నగరంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ.. గత ఆరు పర్యాయాలు అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణం మహోత్సవాన్ని నిర్వహించామన్నారు. ఈసారి ఏడవ సారి దీనిని మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. శ్రీనివాస కళ్యాణానికి రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేకపోయినా సీనియర్ నేతగా ఉన్న తాటి వెంకటేశ్వర్లు గోవింద మాలవేసి ఉంటే ఆయనను అరెస్టు చేసి తీసుకువెళ్లారన్నారు. శ్రీనివాసుడి కృపతో ఈ ఏడాది తిరిగి ఈ కళ్యాణ మహోత్సవాన్ని అద్భుతంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ చెక్క అహల్య మాట్లాడుతూ.. శ్రీనివాస కళ్యాణం మహోత్సవానికి నిప్పో ఫ్యాక్టరీ ఆవరణను ఇచ్చిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా

# ఉంచుకోవడమే లక్ష్యం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి మూడవ శనివారం తమ కార్యాలయాలను స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు డిఎంఅండ్‌హెచ్ఓ వి.సుజాత మార్గనిర్దేశములో పరిపాలనాధికారి డాక్టర్ వై.వెంకటేశ్వర్లు నేతృత్వంలో కార్యాలయం అధికారులు, సిబ్బంది అందరూ 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర' భాగంగా స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేసి తదుపరి కార్యాలయ ఆవరణలో పరిసరాల పరిశుభ్రతలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ పీఎల్ దయాకర్, డీపీఎంఓ డాక్టర్ రమేష్, డీఎస్ఓ డాక్టర్ సురేంద్ర బాబు, ఎన్‌సీడీసీ డాక్టర్ యశ్వంత్, డెమో కె.కనకరత్నం, సూపరింటెండెంట్లు విజయకుమారి, రషీద్, వెంకటేశ్వర్లు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## శైవక్షేత్రాలకు బస్సు సౌకర్యం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ శైవక్షేత్రాలైన ఘటిక సిద్ధేశ్వరం, భైరవకోనలకు ప్రతి సోమవారంబస్సు సర్వీసును నడపనున్నట్లు డిపో మేనేజర్ ఎం.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి సూచన మేరకు ఈ బస్సును ఏర్పాటు చేశామన్నారు. ఉదయగిరిలో ప్రతి సోమవారం ఉదయం 7గంటలకు బస్సు సిద్ధేశ్వరం చేరుతుందన్నారు. అనంతరం 9.30 గంటలకు సిద్ధేశ్వరంలో బయలుదేరి 11గంటలకు భైరవకోనకు చేరుతుందన్నారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు భైరవకోనలో బయలుదేరి 2గంటలకు ఉదయగిరికి చేరుతుందన్నారు. బస్సును ఏర్పాటు చేసిన డీఎంను ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ నాయకు లు ముదమాల రమేష్ రెడ్డి, బీజేపీ నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మోటపోతుల చెన్నయ్య, సిద్దేశ్వరం ప్రధానార్చకులు సిద్ధయ్యస్వామి, సమరసత ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండాలని ఎంపీడీవో అప్పాజీ సూచించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గండిపాళెం గ్రామంలో నినాదాలతో కూడిన అవగాహన కల్పించారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. వైద్య శాల పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే ఉదయగిరి అటవీ శాఖా కార్యాలయంలో రేంజ్ అధికారి బీఎస్ కుమార్రాజా ఆధ్వర్యంలో ఆవరణను శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వినీత, హెచ్ వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రా సీఎం చంద్రబాబు లక్ష్యం : మంత్రి ఆనం

## అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే ఆశయం : మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం యావత్తు స్వచ్ఛతగా ఉండాలని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని, అందుకే స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని రూపొందించి అమలుచేస్తున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఆత్మకూరులో స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని ఈకార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తడిచెత్త, పొడిచెత్త, హౌస్‌కంపోస్టింగ్‌లను గురించి ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామనారాయణరెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి అన్నీ కార్యక్రమాలు అమలు చేస్తూనే అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని, పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉండాలని ప్రత్యేక కార్యక్రమం రూపొందించారని, ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమం అమలు చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారులు, సర్పంచ్‌లు, జెడ్పిటిసి, ఎంపిటిసి మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, ఈ కార్యక్రమం స్పూర్తితో అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విరివిగా మొక్కలు నాటాలని, చెత్తను తడి, పొడిగా వేరుచేయాలని, విరివిగా గ్రామాల్లో వర్మికంపోస్టును తయారు చేయాలని ఆనం సూచించారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, స్వచ్ఛఆంధ్ర సాధనకు తమవంతుగా కృషిచేయాలని రామనారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గాన్ని స్వచ్ఛంగా ఉంచాలని, అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్న ఆకాంక్షతో తాను కృషిచేస్తున్నానని, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా కృషిచేస్తున్న తాను నియోజకవర్గం స్వచ్ఛతగా ఉండేందుకు కూడా కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమం అమలు చేయాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి అందరు ప్రజాప్రతినిధులకు సూచించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని, అందరూ ఆరోగ్యంవంతంగా ఉండాలని, అన్ని పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండాలన్న సంకల్పంతో కృషిచేస్తున్నారని, అందుకు తమవంతుగా ఎవరికివారు సంపూర్ణ సహకారమందించాలని రామనారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, ఇరిగేషన్ ఈఈ రావూరు వెంకటేశ్వర్లు, తెలుగు దేశం నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం



కైవల్యారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రా రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, కంది మల్లికార్జునరెడ్డి, టీడీపీ నాయకులు తాళ్లూరు గిరినాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, కాటం రెడ్డి రవీంద్రారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, సుంకర పెంచలచౌదరి (మండలటిడిపి అధ్యక్షుడు), కేతా విజయభాస్కరరెడ్డి (మండల టిడిపి ప్రధాన కార్యదర్శి), పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టి గుండాల బుజ్జిరెడ్డి, మాదాల మస్తాన్‌నాయుడు (సాగునీటిసంఘ చైర్మెన్), తలచీరు బాబునాయుడు, దోర్నాదుల సురేష్‌బాబు, షేక్ రేష్మా, గద్దె వీరరాఘవులు నాయులు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్ బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, తహశిల్దారు వి.సుధీర్, ఐసిడిఎస్ సిడిపివోలు పి.సునీలత (ఆత్మకూరు), ఎం.పద్మావతి (అనంతసాగరం), సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కె.నారాయణమ్మ, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ముమ్మరంగా మంత్రి ఆనం పర్యటన





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో శనివారం రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముమ్మరంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 10గంటలకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్థానిక సత్రం సెంటర్‌లోని శ్రీశ్రీశ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సత్రం సెంటర్‌లో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అందరిచేత ప్రతిజ్ఞచేయించారు. అవగాహనా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. స్వచ్ఛత, పరిశుభ్రత తదితర కార్యకమాల గురించి, ప్రజలు పాటించాల్సిన నియమాలను గురించి మంత్రి వివరించారు. స్థానిక ఏపి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిల కోరికమేరకు స్వంత నిధులతో ఏర్పాటుచేసిన మినరల్‌వాటర్ ప్లాంటును రామనారాయణరెడ్డి ప్రారంభించారు. తదుపరి స్థానిక శ్రీశ్రీశ్రీ అలఘునాధ స్వామి ఆలయంలో రామనారాయణరెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్తానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంవద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మంత్రి ఆనం స్వయంగా మొక్కలు కూడా నాటారు. మొక్కలు నాటిపెంచడం వలన ప్రయోజనాలు, ఆవశ్యకతను గురించి రామనారాయణరెడ్డి వివరించారు. తదుపరి స్థానిక మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు ఆధ్వర్యంలో రోడ్డుభద్రత గురించి వివరించే స్టిక్కర్లను వాహనాలకు అంటించే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి



వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, ఇరిగేషన్ ఈఈ రావూరు వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, కంది మల్లికార్జునరెడ్డి, తెలుగుదేశం నాయకులు తాళ్లూరు గిరినాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, సుంకర పెంచలచౌదరి (మండలటిడిపి అధ్యక్షుడు), కేతా విజయభాస్కరరెడ్డి (మండల టిడిపి ప్రధానకార్యదర్శి), పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మాదాల మస్తాన్‌నాయుడు(సాగునీటిసంఘ చైర్మెన్), తలచీరు బాబునాయుడు, దోర్నాదుల సురేష్‌బాబు, షేక్ రేష్మా, గద్దె వీరరాఘవులునాయులు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, తహశిల్దారు వి.సుధీర్, ఐసిడిఎస్ సిడిపివోలు పి.సునీలత (ఆత్మకూరు), ఎం.పద్మావతి (అనంతసాగరం), సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కె.నారాయణమ్మ, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ముమ్మరంగా స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని పంచాయతీల్లో శనివారం ప్రభుత్వ ఆదేవాలమేరకు స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో 17 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. చెర్లోయడవల్లిలో కమ్యునిటి శానిటేషన్ కాంప్లెక్స్‌ను ఎండివో ఐజాక్‌ప్రవీణ్ ప్రారంభించారు. ఆయన నాగులపాడు, రావులకొల్లు తదితర అనేక గ్రామాల్లో పర్యటించి కార్యక్రమాలను పర్యవేక్షించారు. అన్నిపంచాయతీలకు కేటాయించబడిన ప్రత్యేకాధికారులు కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్మితమై ఉన్న ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల్లో చెత్తసేకరణ, వర్మికంపోస్టు ద్వారా సేంద్రియ ఎరువుల తయారీ, తద్వారా గ్రామాల్లో పారిశుధ్యమెరుగు, పంచాయతీలకు ఆదాయం తదితర అంశాలగురించి ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయగ్రామీణ ఉపాధిహామీపథకం ద్వారా మండలానికి మంజూరైన 397 ఇంకుడుగుంటలలో 250 ఇంకుడుగుంటలను ప్రారంభించి 100పూర్తిచేశారని ఎండివో ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. మిగతా వాటిని కూడా త్వరలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, గ్రామాలన్ని పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని అమలుచేస్తుందన్నారు. ఇంకుడుగుంటల వలన కలిగెడి ప్రయోజనాలను ఆయన ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాదికారులు, ఉపాధిహామీ పథకం ఏపీఓ ఎం.శిరీష, ఈసీ జానకి, టిఏలు, ఎఫ్ఏలు, సచివాలయాల సిబ్బంది, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గృహసందర్శనలతో చిన్నారుల పౌష్టికాహారంపట్ల చైతన్యం తేవాలి

▸ శిక్షణాతరగతుల్లో సీడీపీఓ సునీలత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చిన్నారులకు పౌష్టికాహారాన్ని తగినంతగా అందించి వారు ఆరోగ్యవంతంగా ఉండేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ముమ్మరంగా గృహసందర్శనలు నిర్వహించి మహిళలకు తగిన అవగాహన కల్పించి చైతన్యం తేవాలని ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత కోరారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రారంభించిన అంగన్‌వాడీ కార్యకర్తల 3రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మూడవరోజైన శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. సమాజంలోని చిన్నారుల పోషణస్థాయి పెంచడమే లక్ష్యంగా పోషణ్-బి, పడాయి-బి కార్యక్రమాలు ప్రభుత్వం ప్రారంభిందని, లక్ష్యసాధనకు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధతో కృషిచేయాలని, 6సంవత్సరాలలోపు చిన్నారుల పోషణ లక్ష్యంగా 2023మేలో కేంద్రమంత్రి స్మృతిఇరాని ప్రారంభించారన్నారు. ఈపథకం ద్వారా 0-3సంవత్సరాల చిన్నారులకు నవచేతన్ కార్యక్రమం, 3-6సంవత్సరాల చిన్నారులకు ఆధార్‌షీలా కార్యక్రమాలను ప్రభుత్వం రూపొందించిందని, ఈ కార్యక్రమాల ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించి చిన్నారుల్లో పోషణ లోపం లేకుండేలా చర్యలు తీసుకోవాలని సునీలత పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలో గృహసందర్శనలు ముమ్మరంగా నిర్వహించాలని, చిన్నారుల తల్లులకు పోషణ గురించి అవగాహన కల్పించాలని, చిన్నారులు పరిపుష్టిగా ఆరోగ్యవంతంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ తగిన అవగాహన పెంపొందించాలని, తల్లిపాలలోని విశిష్టతను అందరికీ తెలియజేయాలని, ప్రభుత్వం అందించే పౌష్టాకాహారాన్ని సద్వినియోగం చేసుకునేలా అందరికీ అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు. అందుకుగాను గృహసందర్శనాలు, అవగాహనా సదస్సులు కూడా ముమ్మరంగా నిర్వహించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నియమాల గురించి వివరించాలని ఆమె సూచించారు. చిన్నారుల ఎత్తు, అందుకుతగిన బరువు, ఎదుగుదలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్‌షీలా కార్యక్రమం ద్వారా 3-6 మద్య వయసున్న చిన్నారుల ఆరోగ్యం, బాషాభివృద్ధి తదితర ఐదు అంశాలపట్ల అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల పోషణకోసం అందించే బాలామృతంను పిల్లలకు సక్రమంగా వినియోగించేలా తల్లులకు అవగాహన కల్పించాలని సిడిపివో సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ముమ్మరంగా గృహసందర్శనాలు నిర్వహించాలని, తల్లులకు అవగాహన కల్పించి చైతన్యపరచాలని సునీలత పిలుపునిచ్చారు. ఈ అంశాల గురించి శుక్ర, శనివారాల్లో కూడా శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆమె వెల్లడించారు. చిన్నారుల్లో ఎలాంటి సమస్యలు లేకుండేలా, ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, వివిద రకాల పోషకాహారాలను సరఫరాచేస్తుందని, అందువలన అంగన్‌వాడీ కార్యకర్తలు తప్పకుండా ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలని సునీలత కోరారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కోటేశ్వరమ్మ, సురేఖ, ఆత్మకూరు అర్బన్, రూరల్ పరిధిలోని 45మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారాలు లేని ఉత్సవ విగ్రహాలు

▸ జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవులు ▸ అధికారాలిస్తారా పాలకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో హోరాహోరీ పోటీలు పడి సాధించుకునే జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యత్వ పదవులు ఎలాంటి అధికారాలు లేని ఉత్సవ విగ్రహాల్లాగా కొనసాగుతున్నాయి. గతంలో పలుదపాలుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు అధికారాలివ్వాలని, ప్రత్యేక నిధులివ్వాలని తమ యూనియన్‌ద్వారా పోరాటాలు కూడా చేశారు. అయినా ఫలించలేదు. అయితే ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు ఎగబడి మరీ పార్టీల టిక్కెట్లు పొంది వ్యయప్రయాసలతో పోటీలు చేస్తుంటారు. కాగా జడ్పీటీసీ సభ్యులు మండల స్థాయిలో ఓటర్లచే ఎన్నుకోబడడం వారిలో ఒకరిని జడ్పీ చైర్మన్‌గా ఎన్నుకోవడం, అనంతరం జడ్పీ చైర్మన్ అధికారాలు చెలాయిస్తుండగా మిగతా సభ్యులు మాత్రం ఎలాంటి అధికారాలు, ప్రత్యేక నిధులు లేకుండా ఐదేళ్ళపాటు కొనసాగుతుండడం, అలాగే ఎంపీటీసీ మెంబర్లుగా ఎన్నికయ్యేవారిలో ఒకరు మండలాధ్యక్ష పదవికి ఎన్నిక కావడం, మిగతావారు మాత్రం ఐదేళ్ళు ఉత్సవ విగ్రహాల్లాగా రెండు నెలలకొకదపా జరిగే సమావేశాలకు పరిమితమవుతూ ఐదేళ్ళు కొనసాగడం తెల్సిందే. అయితే గత నాలుగు ఎన్నికల నుండి ఈ వ్యవస్థను మార్చి పాత విధానం మార్చాలని కోరుతూనే ఉన్నా ఆనిర్ణయం కేంద్ర స్థాయిలో జరగాలంటూ యధావిధిగా కొనసాగిస్తున్నారు. సరే ప్రజలచేత ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడే జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు అధికారాలు, స్వంతంగా చిన్నపాటి ప్రజాసమస్యలు తీర్చగలిగేలా ప్రత్యేక నిధులు కేటాయింపు చేయాలని కూడా గతంలో పలు దపాలు ఆయా ప్రతినిధులు కోరినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. సర్పంచ్‌లుగా ఎన్నికయ్యేవారికి తగిన అధికారాలున్నా మండల పరిషత్‌లో సాధారణ సభ్యులే తప్ప ఓటుహక్కు కలిగిన సభ్యులు కాకపోవడం గమనార్హం.

## కరటంపాడు ఎంపీటీసీ మెంబర్ మృతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడు ఎంపీటీసీ మెంబర్ ఖాసిమ్‌సాహెబ్ (65)అనారోగ్యంతో శనివారం ఉదయం మృతిచెందాడు. ఆయన గత ఏడాదికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సపొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆయన గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా కరటంపాడు మండల ప్రాదేశిక నియోజకవర్గం నుండి పోటీచేసి గెలుపొందారు. ఆయన శనివారం ఉదయం మృతిచెందగా సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతికి కరటంపాడుకు చెందిన జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వల్లభనేని రాజేంద్రనాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రజాప్రతినిధిగా ఉన్న ఖాసిమ్‌సాహెబ్ మృతి అత్యంత బాధాకరమని రాజేంద్రనాయుడు పేర్కొంటూ ఆయన కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఖాసిమ్ మృతికి పలువురు ఎంపీటీసీ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## డేవిస్ పేటపంచాయతీలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ప్రతీ నెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నేడు నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం డేవిస్ పేట పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గామండల పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు డి.శ్రీనివాసులు విచ్చేశారు. తొలుత మొక్కలు నాటిన అనంతరం స్వచ్ఛ భారత్ ర్యాలీ చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి టి.శైలజ, గ్రామ రెవిన్యూ అధికారి సంధ్య, సచివాలయం సిబ్బంది, తస్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల చెన్నయ్యకు భారత్ విభూషణ్ అవార్డ్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరుకు చెందిన దళిత నాయకుడు బొమ్మెల్ల బాల చెన్నయ్యకు ఇంటర్నేషనల్ భారత్ విభూషణ్ అవార్డు అందుకోనున్నారు. ఈనెల 24వ తారీకు దుబాయ్‌లోని పార్క్ రేజెస్ హొటల్‌లో జరిగే కార్యక్రమంలో జెనెసిస్ అల్టిమా దుబాయ్ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మేనేజ్మెంట్ వారి సౌజన్యంతో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు అందుకోనున్నారు. దళిత నేత బాల చెన్నయ్యకు ఇంటర్నేషనల్ అవార్డుపై పలువురు హర్ష వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి అసత్య ప్రచారం

### మోదీ కులం 1999లోనే ఓబీసీగా గుర్తింపు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా అయ్యాకే తన కులాన్ని ఓబీసీగా ప్రకటించుకున్నారు అనే వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవం అని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ అన్నారు. నిజానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులం 1999 అక్టోబర్ 27న ఓబీసీ జాబితాలో చేర్చబడింది. ఇది ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే రెండేళ్ల ముందు. ఈ వాస్తవాలను విస్మరిస్తూ, నిరాధార ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డి అసత్య ప్రచారానికి, దుష్ప్రచార రాజకీయాలకు నిదర్శనం అని పేర్కొన్నారు. “మీ రాహుల్ గాంధీ మెప్పు కోసం ఇంత అబద్ధాలు, అబూతు కల్పనలు చెప్పడం తెలంగాణ ముఖ్యమంత్రి గారికి అవసరమా?” అని ప్రశ్నించారు.

# చంద్రబాబు స్ఫూర్తితో క్లీన్ అండ్ గ్రీన్ సాధనకు కృషి చేద్దాం

- పరిసరాల శుభ్రత అనేది ప్రతి పౌరుడు ప్రాథమిక బాధ్యతగా స్వీకరించాలి
- దోమలు వృద్ధి చెందడానికి కారణం మాత్రం అపరిశుభ్ర పరిసరాలే
- వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలి
- చైర్ పర్సన్ మోర్ల సుప్రజామురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచడం మన అందరి బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించాలని చైర్ పర్సన్ మోర్ల సుప్రజామురళి అన్నారు. ఆంధ్ర – స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకై బుచ్చి రెడ్డి పాళెం పట్టణంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రనిధులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్‌తో కలిసి బుచ్చి పట్టణంలోని 11వ వార్డు వాసవి నగర్‌లో ఇంటింటికి వెళ్లి పరిసరాల శుభ్రత గురించి వివరించారు. ఎరుపు, ఆకుపచ్చ డస్ట్ బిన్స్‌లో తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా వేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజామురళి మాట్లాడుతూ.. వ్యక్తి గత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములై క్లీన్ అండ్ గ్రీన్ సాధనకు కృషి చేయాలని కోరారు. క్లీన్ ఎన్విరాన్‌మెంట్ వల్ల బాక్టీరియా, వైరస్‌లు వ్యాప్తి చెందకుండా వుంటాయన్నారు. చాలా మంది డస్ట్‌బిన్‌లో వేయాల్సిన తాగేసిన వాటర్ బాటిల్స్, యితర వ్యర్థాలు వీధుల్లోనో.. డ్రైనేజీ కాలవల్లోనో.. వేయడం వలన డ్రైనేజ్ కాలువలలో మురుగు నీరు ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమల వ్యాప్తికి కారణం అవుతుందన్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి రోగాల బారిన పడడానికి పరిశుభ్ర పరిసరాలే కారణమన్నారు. పర్యావరణానికి హానిచేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో చెట్లు పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబు సంకల్పం స్ఫూర్తిగా స్వీకరించి బుచ్చి పట్టణాన్ని రాష్ట్రంలోనే పరిశుభ్ర పట్టణంగా మార్చే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'స్వచ్ఛ – ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో మీడియా, మెప్మా సిబ్బందికి చైర్ పర్సన్ మోర్ల సుప్రజామురళి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు రాచూరు సత్యనారాయణ, బెలూం మల్లారెడ్డి, కత్తి నాగరాజు, మెప్మా సిబ్బందితోపాటు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

# వాహనాలకు రోడ్డుభద్రత స్టిక్కర్లు ప్రయోజనకరం : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డుభద్రత పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, వాహనాలకు భద్రతా స్టిక్కర్లను అంటించడం ప్రయోజనకరం, ఆవశ్యకమని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులో మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు ఆధ్వర్యంలో రోడ్డుభద్రతా నిబంధనలు తెలిపే స్టిక్కర్లను వాహనాలకు ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వాహనాలను నడిపేవారు అన్ని జాగ్రత్తలు పాటించాలని, రోడ్డుభద్రత గురించి అందరి శ్రేయస్సుకోరి ప్రభుత్వం రోడ్డుభద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తుందని, తద్వారా అందరికి రోడ్డుభద్రత గురించి అవగాహన కల్పిస్తున్నారని, దాంతోపాటు వాహనాలకు స్టిక్కర్లను కూడా ఏర్పాటు చేయడం అత్యంత ప్రయోజనకరమని మంత్రి ఆనం పేర్కొన్నారు. వాహనదారులందరూ ఈ స్టిక్కర్లను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి రామనారాయణరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో స్తానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, ఇరిగేషన్ ఈఈ రావూరు వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణు గోపాల్‌రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జిల్లా టిడిపి నాయకుడు చంద్రా వెంకటసుబ్బానాయుడు, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సర్దార్, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణు, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, సూరా భాస్కరరెడ్డి, సాగునీటి సంఘ చైర్మెన్ మదాల మస్తాన్‌నాయుడు, తెలుగుదేశం నాయకులు పిడికిటి వెంకటేవ్వర్లు నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పల్లవోలు జయాకర్, కొప్పోలు చిన్నపురెడ్డి, తహశిల్దారు సుధీర్, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, పలు శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అనీల్ గార్డెన్స్‌లో 8వ వార్డు సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ శ్రావణ్ వివాహ వేడుకకు శనివారం వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎంను కలిసిన పట్టాభి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరుకి విచ్చేసినటువంటి సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం మర్యాద పూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కలిశారు.

## కాకాణి కలిసిన ఆర్టీఐ అధ్యక్షులు దేవారెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ ఆర్టీఐ వింగ్ అధ్యక్షులుగా ఆ పార్టీ సీనియర్ నాయకులు దేవారెడ్డి అశోక్‌రెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సహకారంతో కేంద్ర పార్టీ నాయకత్వం బాధ్యతలు అప్పగించగా ఆయనను ధన్యవాదాలు తెలిపినట్లు ఆర్టిఐ వింగ్ అధ్యక్షులు దేవారెడ్డి శనివారం తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి వెళ్లినట్లు తెలియజేశారు. సర్వేపల్లి నియోజకవర్గ స్థాయిలో బాధ్యతలు నిర్వహించాలని కాకాణి సూచించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల వైకాపా యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జన పల్లిలోకమ్యూనిటీ హెల్త్ కాంప్లెక్ ప్రారంభం

**రాపూరు, మేజర్‌న్యూస్ :** బొజ్జనపల్లి గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ శానిటరీ హెల్త్ కాంప్లెక్స్‌ను సర్పంచ్ నాగభూషణంరెడ్డి ప్రారంభించారు. మండల స్థాయి అధికారులు ఎంపిడిఓ భవానీ ఏఓ సోమసుందర్ పంచాయతీ సెక్రటరీ అనల్ప, పీ.వెంకటేశ్వర్లు, టి.రాజేంద్ర, ఏ.రమేష్ ఎస్.రమణయ్య, జి.పుల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన దేవస్థానం సిబ్బంది



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.